# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



2

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
గురువారం 06 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పొలాల్లో కందకాలు

## ఆందోళనలో రైతులు... సీపీకి ఫిర్యాదు చేసిన బాధిత రైతులు



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా... చింతకాని మండలం... నాగులవంచ గ్రామంలో బీటీ రహదారుల నిర్మాణానికి ఒక కాంట్రాక్టర్ దౌర్జన్యంగా తమ పంట పొలంలోని మట్టిని తవ్వి రోడ్డు విస్తరణకు ఉపయోగిస్తున్నాడని ఆరోపిస్తూ రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ సొంత పట్టా భూముల్లో మా అనుమతి లేకుండా కొంతమంది పెద్దమనుషుల అండదండలతో రైతుల సొంత భూముల్లోని మట్టిని తవ్వి తోటలను ధ్వంసం చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. సమాచారం లేకుండా, పరిహారం ఇవ్వకుండా మాభూమిలో వారు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నిస్తూ జిల్లా రెవెన్యూ, పోలీస్ అధికారులను కలిసి సదరు కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో వివిధ రహదారులకు బీటీ రోడ్డు నిర్మాణాలుగా నిధులు మంజూరు అయ్యాయి. ఈ రహదారుల నిర్మాణంలో నిబంధనల ప్రకారం మట్టిని తరలించే క్రమంలో సదరు కాంట్రాక్టర్ రాయల్టీ చెల్లించి తను కొనుగోలు చేసి మట్టిని తరలించాల్సి ఉండగా.. నిబంధనలకు విరుద్ధంగా పక్కనే ఉన్న రైతుల పట్టా భూముల్లోంచి యంత్రాలతో రైతుల అనుమతి లేకుండా కందకాలు తీస్తూ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్టు రైతులు అడపా సుభాష్ చంద్రబోస్, కళ్యాణం మాలతి, వంకాయలపాటి శ్రీనివాసరావు, మిగతా 2లో..

## దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల నుంచి సంపూర్ణ లబ్ధి చేకూర్చాలి
- యు.డి.ఐ.డి. పొందే విధానంపై దివ్యాంగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

5





## ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం

- జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కృషి
- 10న ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రారంభం
- పదవులకు రాజీనామా చేశాకే కొత్త వారి చేరిక
- సొసైటీ శ్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం
- ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం

4

## కరువు నేలపై గోదావరి పరవళ్లు



- ఎండుతున్న పంటలకు సీతారామ ప్రాజెక్ట్ భరోసా
- సీతారామ ప్రాజెక్ట్ మూడు లిఫ్ట్ ల ద్వారా గోదావరి జలాలు
- అన్నపురెడ్డి మండలంలో గోదావరి జలాలకు రైతులు పూజలు
- గోదావరి నుంచి వంద కిలో మీటర్ల దూరంలో రాజీవ్ కెనాల్ కు చేరనున్న గోదావరి జలాలు
- రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు
- నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కు గోదావరి జలాలు
- మంత్రి తుమ్మల సీఎం రేవంత్ పై రైతాంగం ప్రశంసలు

3

## సస్పెండ్ చేశారని ఆత్మహత్యా యత్నం

- అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ పై ఆరోపణలు
- అటెండర్ డి.మాధవి ఆత్మహత్యయత్నం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న డి.మాధవి ( పి. హెచ్. వర్కర్ ) అటెండర్ గా నగర పాలక సంస్థ నందు 20 సం?లు గా పలు విభాగలయందు అటెండర్ గా పని చేస్తున్నది ఆమెను శానిటరీ సూపర్ వైజర్ కి రిపోర్డు చేయమని ఆదేశించినరు కానీ ఆమె కొన్ని అనారోగ్య సమస్యల వల్ల మేయర్ , కమిషనర్ దగ్గరికి వెళ్లి నన్ను అటెండర్ గానే ఉంచమని అడిగినది కమిషనర్ , మేయర్ ఓకే చెప్పగా శానిటరీ డిపార్ట్మెంట్లో రిపోర్ట్ చేయనందున సోకస్ నోటీసు ఇచ్చారని , సోకస్ నోటీసు కి రిప్లయ ఇచ్చానా ఇవ్వ లేదు కావాలి అని అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి సస్పెండ్ చేశారని బుధవారం సుమారు పదిన్నర గంటల సమయంలో కార్యాలయంలో మత్తు మాత్రలు 30 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు . కార్యాలయంలో సహాయ కమిషనర్ మరియు కమిషనర్ వేధింపులు భరించలేక ఈ ఆత్మహత్యలకు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నది . మున్సిపల్ ఆఫీస్ లో ఉన్నవారు 108 కి ఫోన్ చెయ్యగా వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపారు . ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతుంది .

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం బ్యూరో , కెరటం న్యూస్**

బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కళాశాల నందు గల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో కందకాలు

(మొదటిపేజీ తరువాయి..)

వంకాయలపాటి సీతయ్య, సామినేని బాబురావు, వంకాయలపాటి స్వరూప రాణి, తదితరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా తమ అధీనంలో ఉన్న పట్టా భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చొరబడి కందకాలు తీయడం సరికాదని వారు ఆరోపిస్తున్నారు. రాత్రివేళలో రైతులకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా మట్టిని తోడేస్తున్నారని ఆరోపించారు.

### న్యాయం చెయ్యండి....సిపిని కలిసి ఫిర్యాదు

నాగులవంచ గ్రామంలో ఓ కాంట్రాక్టర్ రైతుల భూముల్లో కందకాలు తీసిన అంశానికి సంబంధించి బుధవారం కళ్యాణం మాలతి అనే మహిళ రైతు ఖమ్మం పోలీస్ కమిషనర్ ను కలిసి తన ఆవేదన చెప్పుకున్నానని మాలతి మీడియాకు తెలిపారు. అంతకుముందే ఇదే గ్రామానికి చెందిన అడపా సుభాష్ చంద్రబోస్



అనే రైతు సైతం జిల్లా పోలీసు అధికారులకు తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసినట్టు బోస్ మీడియాకు తెలిపారు. తన మామిడి తోటలో దౌర్జన్యంగా కందకం తీయడమే కాకుండా మామిడి చెట్లను సైతం ధ్వంసం చేశారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సుభాష్ చంద్రబోస్ తెలిపారు. అంతకుముందు స్థానిక చింతకాని పోలీసు స్టేషను లో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. మాకు న్యాయం జరగక పోతే ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.





# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...!

- మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి
- ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి
- ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి



నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంత రం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు.పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.



## డిమాండ్ బట్టి నర్సరీలో మొక్కల పెంపకం చేయాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- బోనకల్ మండలం గార్లపాడు లో పర్యటించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ బుధవారం బోనకల్ మండలం గార్లపాడులో పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ విషయమై లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి డిమాండ్ కు అనుగుణంగా మొక్కలను పెంపకం ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మొక్కలు ఎండిపోకుండా సరైన పాళ్లలో నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు.

# కరువు నేలపై గోదావరి పరవళ్లు

- ఎండుతున్న పంటలకు సీతారామ ప్రాజెక్ట్ భరోసా
- సీతారామ ప్రాజెక్ట్ మూడు లిఫ్ట్ ల ద్వారా గోదావరి జలాలు
- అన్నపురెడ్డి మండలంలో గోదావరి జలాలకు రైతులు పూజలు
- గోదావరి నుంచి వంద కిలో మీటర్ల దూరంలో రాజీవ్ కెనాల్ కు చేరనున్న గోదావరి జలాలు
- రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు
- నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కు గోదావరి జలాలు
- మంత్రి తుమ్మల సీఎం రేవంత్ పై రైతాంగం ప్రశంసలు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

చేతికందే పంటలు ఎండి పోకుండా సాగు నీటికి భరోసా గా నిలిచింది సీతారామ ప్రాజెక్ట్.ఓ పక్క నాగార్జున సాగర్ ఆయకట్టు కు సాగు నీటి ఎద్దడి లేకుండా మరో పక్క దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ పరుగులు పెడుతుంది. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనే మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరే శుభ సందర్భం.సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు ఆన్ అవ్వడంతో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్ల తో వైరా రిజర్వాయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరే వేళ రైతాంగం గోదారమ్మ కు పూజలు చేస్తూ.. మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ పరుగులు పెడుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేయాలనే మంత్రి తుమ్మల చిరకాల స్వప్నం సాకారం అయిన సందర్భం. సీతారామ ప్రాజెక్ట్ మూడు పంప్ హౌస్ లిఫ్ట్ లు ఆన్ చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాల తో అశ్వాపురం మండలం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్ హౌస్ లిఫ్ట్ మోటార్ ఆన్ చేయగా అక్కడ నుంచి గోదావరి జలాలు ముల్కలపల్లి మండలం పూసుగూడెం రెండో లిఫ్ట్ కు అక్కడ నుంచి కమలాపురం మూడో లిఫ్ట్ కు చేరతాయి.మూడు లిఫ్ట్ లను మంత్రి తుమ్మల క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.

రాజీవ్ కెనాల్ తో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద వైరా మధిర సత్తుపల్లి నియోజక వర్గాల్లో ఆయకట్టు ఉంది.సాగర్ నుంచి నీటి ఎద్దడి ఉంటే పంటలు ఎండి పోకుండా సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.అశ్వాపురం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్ హౌస్ లిఫ్ట్ నుంచి 1500 క్యూసెక్కుల నీరు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న రాజీవ్ కెనాల్ చేరుతుంది. మూడు లిఫ్ట్ లు ఎత్తి పోసిన గోదావరి నీళ్ళు ఏన్కూర్ వద్ద సాగర్ కెనాల్ కు చేరతాయి.రాజీవ్ కెనాల్ గా నామకరణం చేసిన ఈ కెనాల్ లో గోదారమ్మ పరుగులు తీస్తూ వైరా రిజర్వాయర్ కు చేరతాయి. అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గ్రావిటీ కెనాల్స్ ద్వారా సాగు నీరు పంట పొలాలు చేరతాయి.లక్షా 30 వేల ఎకరాల్లో ఆయకట్టు కు నీటి ఎద్దడి లేకుండా సీతారామ ప్రాజెక్ట్ భరోసా గా నిలిచింది. కృష్ణా బేసిన్ గోదావరి బేసిన్ అనుసంధానం గా గోదారమ్మ కృష్ణమ్మ నదుల అనుసంధానం గా రాజీవ్ కెనాల్ మారింది. గోదావరి నీళ్ళు వైరా రిజర్వాయర్ కు చేరేలా కెనాల్ కు రూపకల్పన చేసి పట్టుదల గా పూర్తి చేసిన మంత్రి తుమ్మల అపర భగీరథుడు లా చరిత్రలో నిలిచారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### గోదారమ్మకు రైతాంగం పూజలు

దశాబ్దాలుగా సాగు నీటి కోసం గిరిజన రైతాంగం ఎదురు చూపులు. వర్షాధారంగా పంటలు సాగు చేసే వారు.ఇన్నాళ్ళ కష్టాలు దూరం చేస్తూ చంద్రుగొండ అన్నపురెడ్డి పల్లి మండలం సాగు నీటి కలను సాకారం చేస్తూ సీతారామ కాలువల్లో నీళ్ళు చూసిన రైతాంగం వెలకట్ట లేని సంతోషంలో ఉన్నారు. పంటలు ఎండి పోయే దశలో గోదారమ్మ మా పంటలను తల్లిలా కాపాడటానికి కాలువల్లో పరవళ్ళు తొక్కుతుందనీ రైతులు సంబరాలు చేస్తూ గోదారమ్మ కు పూజలు చేసారు.గిరిజన రైతాంగం తలరాత మార్చేలా సీతారామ ప్రాజెక్ట్ తో మంత్రి తుమ్మల అపర భగీరథుడు లా చరిత్రలో నిలిచారని హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ





ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం టిఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా విభాగాన్ని అభినందించారు. ఏ ఏ క్రీడలు నిర్వహిస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా ఉద్యోగినిలకు ఏమన్న సమస్యలు ఉన్నాయా అని వివరాలు అడిగారు. ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ శీలం రాధికా రెడ్డి కార్యవర్గ సభ్యులు నెల్లూరి విజయ, పబ్లిసిటీ సెక్రెటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మహిళా విభాగం కార్యవర్గం వెంకటమ్మ, భావన వెన్నెల, కోమలి,శ్రావణి, హసీనా, వసంత, రమ్య, రాంబాయి, షేక్ జరీనా, లక్ష్మి,మాధురి, నాగలక్ష్మి, ఫాతిమా ఫార్వీన్ ,మాణిక్యం, రమాదేవి, పార్వతి, హిమబిందు మొదలగువారు పాల్గొన్నారు. తదుపరి మహిళా విభాగం కార్యవర్గం ఐ డి ఓ సి లోని అన్ని డిపార్ట్మెంట్లోని మహిళా ఉద్యోగులను కలిసి పోస్టర్, పాంప్లెట్లు అందజేసి మార్చి 8న ఉదయం 10.00 గంటల నుండి టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అందరూ హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.

# ముగిసిన ఆర్టీసీ ఉద్యోగుల "పవర్ శిక్షణా శిబిరం"





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆర్టీసీ ఉద్యోగులకు వృత్తి నైపుణ్యం తో పాటు ఓనర్ షిప్,సహానుభూతి,ప్రమాద సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,సంస్థ అభివృద్ధ కోసం వ్యక్తిగత బాధ్యత తదితర అంశాలను బోధించేందుకు ఫిబ్రవరి 18న ప్రారంభమైన శిక్షణా శిబిరం 12 రోజులపాటు కొనసాగి బుధవారం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల్లో కొనసాగిన "పవర్ శిక్షణా కార్యక్రమం" లో భాగంగా ఖమ్మం డిపోలో శిక్షణా శిబిరాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం గారు ఫిబ్రవరి 18న ప్రారంభించారు.ప్రతిరోజు శిక్షణా శిబిరంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ గారి వీడియో సందేశాన్ని ప్రదర్శించారు.బోధకులు గా ఖమ్మం డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ గారు ఆర్టీసీ అభివృద్ధి,పనిలో నిబద్ధత,ఓనర్ షిప్,ఎంపతి,రిసాల్వ్,టీం వర్క్,ప్రమాద రహిత డ్రైవింగ్ అలవాట్లు వంటి అంశాలను వ్యక్తిగత జీవితానికి అన్వయిస్తూ సోదాహరణం గా అందరికీ అర్థమయ్యే రీతిలో బోధించారు.ప్రతి ఒక్క ఆర్టీసీ ఉద్యోగి తమ ఉద్యోగ బాధ్యతల్లో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి గాను సంస్థ ప్రతినిధిగా ఓనర్ షిప్ లక్షణాలను కలిగి సంస్థ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా వ్యవహరించాలని బోధించారు.క్రమశిక్షణ కలిగి టీం వర్క్ తో పనిచేసి విజయాలను సాధించాలని బోధించారు.ప్రతిరోజూ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణా శిబిరం లో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ సంస్థ అభివృద్ధి కోసం తథార సంస్థ పురోభివృద్ధి కోసం వ్యక్తిగత బాధ్యతగా పని చేస్తామని ప్రతి ఒక్క ఉద్యోగి ప్రతిజ్ఞ చేశారు.12 రోజులపాటు కొనసాగిన పవర్ శిక్షణా శిబిరం బుధవారం సాయంత్రం ముగిసింది. పవర్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా తమకు సంస్థ నుండి అనేక విషయాలు తెలిపి తమను కార్యోన్ముకులను చేసిన బోధకులు డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ ను ఆర్టీసీ ఖమ్మం డిపో సూపర్వైజర్లు,డ్రైవర్లు, కండక్టర్లు,ఆఫీస్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపి అభినందించారు. సమయపాలన పాటించి శిక్షణా శిబిరంలో పాల్గొని శిక్షణ పొందిన ఉద్యోగులందరికి డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు.శిక్షణా కార్యక్రమం ముగింపు వరకు జయప్రదం కావడానికి కృషిచేసిన సూపర్వైజర్లు అప్పన పురుషోత్తమరావు,దండా కృష్ణమూర్తి,మిర్యాల వెంకటేశ్వర్లు,గుండు మాధవరావు,టి.రఘుపతి,జె కె కుమార్ మరియు గ్యారేజి సిబ్బంది సహకారానికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ప్రవీణ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన తాతా మధు, సండ్ర



ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి

ముదిగొండ మండలంలో వివిధ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా ఎడవల్లి గ్రామంలో సీనియర్ పార్టీ నాయకులు శెట్టి వీరయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో పార్టీ సానుభూతిపరుడు మొండితోక శ్రీను మృతి చెందడంతో ఈరోజు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సామినేని నాగమణి గారి కుటుంబాన్ని వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు బంక మల్లయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్, ముత్యాల వెంకటప్పారావు, చెరుకుపల్లి బిక్షం, మల్లేపల్లి శంకర్, వీరనారాయణ, నాయిని వెంకటేశ్వర్లు, పోటు ప్రసాదు, సంజీవరెడ్డి, జగన్నాథం తదితరులు ఉన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం

- జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కృషి
- 10న ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రారంభం
- పదవులకు రాజీనామా చేశాకే కొత్త వారి చేరిక
- సొసైటీ శ్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం
- ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కోసం ఒంటరిగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల పదో తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అవుతుంది. యూట్యూబర్లు మినహా ఆర్ ఎన్ ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలవారికి, అక్రిడిటేషన్ కార్డు లేకున్నా సీనియారిటీ ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టులకు సంఘం సభ్యత్వం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇంఛార్జి రాజశేఖర్ తెలిపారు. ఇతర యూనియన్ల నుండి చేరేవారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి రావాలన్నారు. ఎవరికీ ముందుగా పదవులు హామీ ఉండదన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం రోజు రాష్ట్ర నాయకత్వం హాజరు అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని మండలాల్లో కూడా విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులు అందరూ శక్తి మేరకు పని చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సొసైటీల ద్వారా ఇళ్ళ స్థలాలు వచ్చే అవకాశం లేని దృష్ట్యా.. ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఫెడరేషన్ తరపున ఒంటరిగానే కృషి చేయాలని నిర్ణయించారు. ఇకపై స్థంభాద్రి సొసైటీ తరపున కానీ, ఇతర యూనియన్లతో కలిసి పోకూడదని నిర్ణయించారు. సొసైటీలో సంఘం తరపున ఉన్న పదవులను వదులుకోవా లని తీర్మానం చేశారు. ఉమ్మడి ఉద్యమాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సందర్భాలలో మాత్రమే అన్ని యూనియన్ల తో కలిసి పనిచేయా లని నిర్ణయం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు తేనె వెంకటేశ్వర్లు, చీనేని బాలకృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, మోహన్ రావు, నాగుల్ మీరా, బంకా వెంకటేశ్, వీసారపు అంజయ్య, బోయినపల్లి అంజయ్య, విష్ణు, కందికొండ శ్రీనివాసరావు, నారాయణ, శివారెడ్డి, శ్రీధర్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాడుతుంది



**కారేపల్లి, కెరటం న్యూస్**

ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, ప్రభుత్వాలు ఇచ్చిన అమలుకై ప్రజలను చైతన్యపరిచి సిపిఎం పోరాడుతుందని వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు. బుధవారం సిపిఎం సింగరేణి మండల కమిటీ సమావేశం రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చాయని అమలు చేయడంలో మాత్రం అలసత్వం నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ముఖ్య వీరభద్ర విమర్శించారు. నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తామని, కనీస మద్దతు ధర చట్టం వంటివి ఎన్నో హామీలను ఇచ్చి మరిచారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు,420 హామీల అమలు నత్తనడుకన సాగుతున్నదని అమలులో అనేక నిబంధనలు పెట్టి రైతు రుణమాఫీ రైతు భరోసా గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు 2500 సహకారం వంటివి ఏవి అనేక నిబంధనలు పెట్టి అమలు చేయకుండా చేసే ప్రయత్నం జరుగుతున్నదని దీని కారణంగా లబ్ధిదారులు నష్టపోతున్నారని దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూల్యాండ్ చెల్లిపించుకుంటుందని విమర్శించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజలను చైతన్య గారి పరిచి పోరాడుతుందని సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ప్రజలు సమరసిల పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర ,మండల నాయకులు కొండబోయిన ఉమావతి , వల్లభనేని మురళి, సురభాగ ధనమ్మ, కేశ గాని ఉపేందర్, బానోత్ కిషన్, ధరావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు.. కేసీఆర్'కు ఆజన్మాంతం రుణపడి ఉంటాం.

- అన్నపురెడ్డిపల్లి మండల రైతులు
- గోదావరి జలాలతో కేసీఆర్ ఫ్లెక్సీకి అభిషేకం



**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీళ్లు తమ పంట పొలాలకు చేరడం పట్ల భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల రైతులు హర్షం వ్యక్తంచేశారు. సీతారామ ప్రాజెక్టులో భాగంగా ఉన్న ములకలపల్లి మండలం కమలాపురం పంపుహౌస్-3 నుంచి సోమవారం రాత్రి అధికారులు తొలిసారిగా సాగునీటిని విడుదల చేశారు. ఆ నీళ్లు సీతారామ కాలువ ద్వారా మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలానికి చేరుకున్నాయి. తమ పంట పొలాల్లోకి చేరిన గోదావరి జలాలను తాకి ఆయా గ్రామాల రైతులు మురిసిపోయారు. నర్సాపురం రెవెన్యూలోని రైతులు కాలువలోని గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే కేసీఆర్ ఫ్లెక్సీకి పాలు, గోదావరి జలాలతో అభిషేకం చేశారు. 'జై కేసీఆర్.. జైజై కేసీఆర్..' అంటూ నినాదాలు చేశారు.

# క్రచ్ సెంటర్‌ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు
- పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు
- కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు,



తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల నుంచి సంపూర్ణ లబ్ధి చేకూర్చాలి
- యు.డి.ఐ.డి. పొందే విధానంపై దివ్యాంగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (%ఖణ×ణ%) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపు లలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్ధం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. 1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు.యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు.మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం తప్పనిసరిగా ర్యాంప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. సదరం సర్టిఫికెట్లలో ఉన్న తప్పుల సవరణకు అవకాశం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైకల్య నిర్ధారణ అంశంలో పరికరాలను ఉపయోగించి సరైన సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాకు వచ్చిన నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద వచ్చిన నిధులు వినియోగిస్తూ పిల్లలకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో వినియోగించిన నిధులకు సంబంధించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. మనకు అందిన నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తేనే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేసిన ప్రతి పనికి ఎంబి రికార్డులను తయారుచేసి బిల్లుల చెల్లింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఇఓ సోమశేఖర శర్మ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, జి.సి.డి.ఓ. తులసి, ఎం.ఈ.ఓలు, ఈ.ఈలు, పి.ఎం. శ్రీ పాఠశాలల హెచ్.ఎం.లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.